
మధుబాబు
క్రైం కార్నర్
Crime Corner

# క్రైం కార్నర్

## మధుబాబు

**CRIME CORNER**
By
**MADHU BAABU**

Published by :
**SATYA VANI PUBLICATIONS**
Machavaram, Vijayawada - 520 004
Phone : 0866 - 2438659

Edition :
**2009**

Price :
**Rs. 80-00**

Cover Design :
**Durga Rao**

Printers :
**RAMANA OFFSET PRINTERS**
Vijayawada - 3

Ph : 2438659
సత్యవాణి పబ్లికేషన్స్
మాచవరం, విజయవాడ - 520 004

## మా సంస్థ ద్వారా విడుదలయిన
## మధుబాబు ఇతర నవలలు

ఆర్తి

రుద్రభూమి

రెడ్ సిల్వర్

క్రైం కార్నర్

వెన్నెల మడుగు

డెత్ వారంట్

పులిమడుగు

# క్రైం కార్నర్

బాంబే సిటీలోని ప్యారేలాల్ సెంటర్లో రిక్షాని ఆపాడు రషీద్‌మియా. వచ్చేపోయే జనం మూలకంగా ఉత్పన్నమవుతున్న సందడితోను, పొగలు విడుస్తూ ఇష్టం వచ్చినట్లు పరుగులు తీస్తున్న మోటార్ వెహికిల్స్ మోతలతోను, ఫుట్‌పాత్‌స్‌కి అడ్డంగా తమ దుకాణాల్ని పరిచిన స్ట్రీట్‌హాకర్స్ అరిచే పెద్ద పెద్ద అరుపులతోను దద్దరిల్లిపోతున్నది ఆ సెంటర్.

"ఫ్యాన్సీ షాపులోకి వెళ్ళి రెండునిముషాల్లో వచ్చేస్తాను. ఇక్కడే వుంటావా?" రిక్షా దిగి ఐదు రూపాయల నోటును రషీద్‌మియా చేతిలో పెడుతూ అడిగింది సవారీ.

"బడా బేకార్ సెంటరమ్మా ఇది... ఏ క్షణంలో ఏ కానిస్టేబుల్ వస్తడో, ఏ కారణం చెప్పి పైసల్ని బయటికి తీయమంటడో తెలియదు" అడగకుండానే మామూలు రేటుమీద ఒక రూపాయి ఎక్కువిచ్చిన ఆ సవారీని వదులుకోవడం ఇష్టంలేక, సన్నగా గొణిగాడు రషీద్‌మియా.

"నీ ఇష్టం.. వీలైతే వెయిట్‌చెయ్యి.... నేను రెండే రెండు నిముషాల్లో వచ్చేస్తాను" అంటూ పెద్ద పెద్ద అడుగులతో బయలుదేరిందామె.

ఫుట్‌పాత్‌ని ఆక్రమించుకుని వున్న స్ట్రీట్ హాకర్స్ మధ్యలో నుంచి దారిచూసుకుంటూ ఆమె ఫ్యాన్సీషాపులోకి వెళ్ళటానికే ఆ రెండు నిముషాలు చాలవని తెలుసు రషీద్‌మియాకి. చొక్కా పైజేబులో వున్న బీడీనొకదాన్ని తీసి వెలిగించుకుంటూ రిక్షాని కొద్దిగా వెనక్కి జరిపాడు....

దారిన పోయేవాళ్ళకి అడ్డులేకుండా ఒక పక్కగా నిలబడటానికి ప్రయత్నం చేస్తుండగా, వచ్చి పడనే పడ్డాడు ఒక కానిస్టేబుల్.

"ఈ రోడ్డు ఎవరిది బే? నీతాతగాడిదా? నీ మామగాడిదా? తియ్యిబే?.... దారికి అడ్డుతీయి" అని అరుస్తూ చేతిలోని లాఠీతో ఎడాపెడా చక్రాలమీద వేశాడు రెండు దెబ్బల్ని.

ఐదు రూపాయల సవారీ కోసం ఎదురుచూస్తూ ఇంకో నిముషం సేపు అక్కడే వుంటే, పాతిక రూపాయలు ఖర్చుపెట్టి చక్రాలకి కొత్త ఊచలు వేయించుకోవాల్సి వస్తుందని అర్థమైంది రషీద్‌మియాకి.

"జనమంతా నడవాల్సిన దారుల్ని దొరబాబుల్లా ఆక్రమించుకున్న వాళ్ళని ఏమీ అనరు.... అరనిముషం ఆలస్యం అయ్యేసరికి హీరోల మాదిరి వచ్చిపడిపోతారు మా మీదికి..." నోటిలోని బీడీని అవతలికి విసిరేసి సన్నగా తనలో తనే గొణుక్కుంటూ రిక్షాని ముందుకు కదిలించాడు.

పదే పది అడుగుల దూరం పోయాడతను. సడన్‌గా ఎదుట ప్రత్యక్షం అయిన సబ్‌ఇన్స్‌పెక్టర్ సాబ్‌ని చూసి ఆదరా బాదరాగా సలాం చేశాడు.

"నీ పేరేమిటి?" కిందినించి పైదాకా పట్టిపట్టి చూస్తూ ప్రశ్నించాడు ఇన్స్‌పెక్టర్ సాబ్.

హేండిల్‌ని వదిలేస్తే రిక్షా తనంతట తాను ముందుకు దొర్లిపోతుందని టైరుకు కాలు అడ్డంపెట్టి, చేతులు కట్టుకున్నాడు రషీద్‌మియా.

తన పేరు చెప్పాడు.

"ఈ సెంటర్లో తిరిగే రిక్షావాలాలందరితోను మాట్లాడమని మా హెడ్‌కానిస్టేబుల్‌కి చెప్పాను. మాట్లాడాడా?" చేతిలోని లాఠీతో అలవోకగా హేండిల్‌ని తడుతూ హుందాగా అడిగాడు ఇన్స్‌పెక్టర్ సాబ్.

“ఇంతకు ముందే వచ్చాను సాబ్ సెంటర్లోకి. ఇంకా ఎవరూ మాట్లాడలేదు...” ఇన్స్పెక్టర్ సాబ్ ప్రశ్నలు ఎటుకేసి దారితీస్తున్నాయో చూచాయగా అర్థంచేసుకుని దిగులుగా అన్నాడు రషీద్మియా.

“మాట్లాడటానికి పెద్ద కథ ఏమీకాదు బే... వచ్చే నెలలో మా అమ్మాయి పెళ్ళి కుదిరింది. మరి మీ రిక్షావాలాలందరూ కలిసి ఏదైనా నజరానా ఇచ్చుకుంటే ముచ్చటగా వుంటుందని మా వాళ్ళందరూ అనుకుంటున్నారు. మనం మనం ఒక సెంటర్లో తిరిగేవాళ్ళం కదా! మన కష్ట సుఖాలన్నిటినీ మనమే పంచుకోవాలి మరి....” అంటూ దూరంలో వున్న హెడ్కానిస్టేబుల్కి సైగ చేశాడు.

అడ్డువచ్చిన వారినందర్నీ తన లాఠీలతో అవతలికి నెడుతూ పరుగు పరుగున వచ్చేశాడు హెడ్కానిస్టేబుల్.

“ఈ రషీద్మియాకి చెప్పేశాను. కాయకష్టం చేసుకుని బతికే వాళ్ళని మనం ఇబ్బంది పెట్టకూడదు. రేపుటెల్లుండిలలో ఒక వందరూపాయలు తెచ్చియిస్తాడు. తీసుకో” అని రషీద్మియా అభిప్రాయంతో నిమిత్తం లేకుండా, ఛక్ఛక్మని సంగతి చెప్పేసి లాఠీని వూపుకుంటూ అవతలికి వెళ్ళిపోయాడు ఇన్స్పెక్టర్ సాబ్.

గొంతు ఎండుకుపోతున్నట్లయింది రషీద్మియాకి. కళ్ళు గిర్రున తిరిగి క్రిందపడిపోతున్న భావన కూడా కలిగింది.

వంద రూపాయల నజరానా?

రాత్రీ పగలు తేడాలేకుండా వారమంతా రిక్షాతొక్కితే అందులో నాలుగోవంతు కూడా కనిపించదు మిగులు...

ఎక్కడినుంచి తీసుకురావాలి అంత మొత్తం?

“ఇన్స్పెక్టర్ సాబ్ చెప్పిందేమిటో అర్థంఅయింది కదా! రేపుగానీ ఎల్లుండిగానీ తీసుకువచ్చి ఇచ్చేయ్... గీతగీతసినట్లు ఆయన చెప్పిందే తీసుకురాకు... మమ్మల్ని కూడా మనసులో పెట్టుకో....” తను కూడా లాఠీతో రిక్షాచక్రాలమీద కొడుతూ హెచ్చరించాడు హెడ్కానిస్టేబుల్.

ఆ హెచ్చరికను పాటించకపోతే జరిగేదేమిటో తలచుకునేసరికి ముంచుకువచ్చేసింది రషీద్మియాకి విపరీతమైన నీరసం. ఫ్యాన్సీ షాపులోకి పోయిన సవారీని గురించి మరచిపోయాడతను. పాదాల్లోని ఓపిక అంతా హరించుకుపోయినట్లు మెల్లిగా రిక్షాని కదిలించి, ఆ సెంటర్కి కాస్తంత దూరంగా వుండే టోపీవాలా బడ్డీ దగ్గరికి పోయాడు.

అల్లంత దూరంలో వుండగానే అతన్ని గమనించి అప్పటికప్పుడు తయారుచేశాడు టోపీవాలా, పాలు కలపని బ్లాక్ టీని. నురుగువచ్చే విధంగా నాలుగుసార్లు తిరగబోసి, అతను రిక్షాదిగి బడ్డీముందుకు రాగానే చేతికి అందించాడు.

"పుడితే దుబాయ్‌లో నవాబుల ఇంట పుట్టాలి. చేస్తే పోలీస్ ఉద్యోగమే చేయాలి" బడ్డీ పక్కనే వున్న బెంచీమీద కూర్చుంటూ అన్నాడు రషీద్‌మియా.

"ఇన్స్‌పెక్టర్ సాబ్ నీకు కూడా ఎదురుపడ్డాడన్న మాట!" అతని నిర్వేదానికి అసలు కారణాన్ని వెంటనే కనిపెట్టి పెద్దగా నవ్వుతూ అన్నాడు టోపీవాలా.

"టాక్స్ నీకు ఒక్కడికే పడలేదు. నాకు కూడా పడింది ఆరు వందలు...." అంటూ అసలు విషయాన్ని చల్లగా చెప్పాడు.

చాయ్ తాగటాన్ని పూర్తిచేసి కప్పును అతనికి అందించాడు రషీద్‌మియా. చొక్కా జేబులోనుంచి బీడీని తీసి వెలిగించుకోబోతుండగా అతనికి అగుపించాడు మగ్దూమ్. బయటికి తీసిన బీడీని, అగ్గిపెట్టెను తిరిగి జేబులో పెట్టుకుంటూ టోపీవాలాకి సైగ చేశాడు.

"సెంటర్‌ని వదలి వీడు ఇటుగా వచ్చాడంటే ఇక్కడ ఎవరికో మూడినట్లే లెక్క" కనులు చిట్లించి పరిశీలనగా చూస్తూ కామెంట్ చేశాడు.

అతని మాటలు పూర్తి అవుతుండగానే యాక్షన్‌లోకి దిగిపోయాడు మగ్దూమ్. పెద్ద పెద్ద అడుగులువేస్తూ వెళ్ళి ఒక పెద్దమనిషిని గుద్దుకున్నాడు.

అడుగులు తడబడి ముందుకు తూలాడా జంటిల్మన్. "కళ్ళు కనిపించటం లేదా? చూసి నడవటం చేతకాదా?" పెద్ద కంఠంతో బిగ్గరగా కోప్పడ్డాడు చేతులు చాచి తనను గట్టిగా పట్టుకున్న మగ్దూమ్‌ని.

చేతుల్ని వెనక్కి తీసుకుంటూ తల వంచుకున్నాడు మగ్దూమ్.

"తప్పయిపోయింది సాబ్.... కాలు మెలికపడి మీమీద పడ్డాను గానీ కావాలని పడలేదు. మాఫ్‌కరో..." అంటూ వెనక్కి వచ్చేశాడు.

"ఇంటికిపోయిన తర్వాత నెత్తీ నోరూ కొట్టుకుంటాడా పెద్ద మనిషి– పొద్దున్నే లేవగానే ఎవరి ముఖం చూశాడో పాపం" సానుభూతిగా తల విదిలిస్తూ టోపీవాలాతో అన్నాడు రషీద్‌మియా.

ఇంటికిపోయిన తర్వాత కొట్టుకోలేదా పెద్దమనిషి, పది అడుగులు వేసీ వేయకముందే ప్రారంభించాడా పనిని. "దొంగ... దొంగ... నా జేబుని కొట్టేసి పారిపోతున్నాడు జేబుదొంగ..." అని కేకలుపెడుతూ వెనక్కి పరుగెత్తుకు వచ్చాడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/kbook.php?id=1312](http://kinige.com/kbook.php?id=1312)**

* * *

**Read other books of Mr. Madhubabu @**

**[http://kinige.com/kbrowse.php?via=author&id=20](http://kinige.com/kbrowse.php?via=author&id=20)**